క్లుప్తంగా

వైభవంగా కుంకుమార్చన



గట్టుప్పల్ శివాలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

గట్టుప్పల్ : మండల కేంద్రంలోని శివాలయంలో బ్రహ్మశ్రీ మాడ వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో శనివారం కుంకుమార్చన, వడి బియ్యం ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలువురు దంపతులు కుంకుమార్చనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గంజి కృష్ణయ్య, చెరుపల్లి ఆంజనేయులు, కర్నాటి వెంకటేశం, భీమగాని మల్లేశం, భావండ్ల శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, గజవెల్లి లక్ష్మయ్య, సత్తిరెడ్డి, రాజు, ఆంజనేయులు, అయోధ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర



తానేదార్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ రమేష్

తిప్పర్తి : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని, దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేశ్ అన్నారు. మండలంలోని తానేదార్‌పల్లి, జంగారెడ్డిగూడెం, గోదావరిగూడెం, యర్రగడ్డలగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రామకృష్ణ, ఏపీఎం హరి, ఆర్‌ఐ ద్రోణార్జున, సీసీ ఎమేల్యా, నాయకులు ముత్తినేని శ్యాంసుందర్, వనపర్తి అంజయ్య, సతీశ్‌రెడ్డి, జానయ్య, తండు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ టీచర్ ఎక్స్‌లెన్స్ అవార్డు



లచ్చిరాం

మర్రిగూడ : మండలంలోని దామెరబీమనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం ఇంటర్నేషనల్ టీచర్ ఎక్స్‌లెన్స్ అవార్డు సాధించారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విద్య బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించి బిహార్‌కు చెందిన లీగ్ అకాడమీ ప్రొఫెషనల్ ఇంటర్ డిసిప్లినరీ సొసైటీ, నీరోజ గ్రీన్ ఇండియా పరివార్ ఫౌండేషన్ సీఈఓలు డాక్టర్ నీరజ్ గుప్తా, ప్రొఫెసర్ నార్పరపరంగా ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డుకు సంబంధించి సర్టిఫికెట్‌ను శనివారం మెయిల్ ద్వారా పంపారు. ఈ సందర్భంగా లచ్చిరాంను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

జూదరులపై కేసు

చిట్యాల : పెద్దకాపర్తి గ్రామ శివారులోని ఓ గుడిసెలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్సై రవికుమార్ శనివారం తెలిపారు. ఆరుగురిని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వారిగా గుర్తించామని, వారి నుంచి రూ.6,700 నగదు, నాలుగు బైక్‌లు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.

విద్యుత్ సిబ్బంది శ్రమదానం



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

మునుగోడు : ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సిబ్బంది శనివారం శ్రమదానం చేశారు. మునుగోడులోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాలను సిబ్బంది అంతా కలిసి శుభ్రం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. లైన్ ఇన్‌స్పెక్టర్ భిక్షం, లైన్‌మెన్లు శ్రీనివాస్, లింగస్వామి, యాదయ్య, అంజయ్య, మురళి, లింగస్వామి, అనిల్, సిబ్బంది వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

మిర్యాలగూడ అర్బన్ : చికిత్స పొందుతూ ఓ గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడు. టూటౌన్ ఎస్‌ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కొంత కాలంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో భిక్షాటన చేసుకుంటున్న 65 ఏళ్ల వృద్ధుడు సెప్టెంబర్ 7న తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలో ఉండగా గుర్తించిన స్థానికులు 108 సాయంతో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచామని గుర్తు పట్టిన వారు ఎవరైనా ఉంటే సెల్ నంబర్ 8712670150 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మా వాటా మాకు కావాలి

- 42 శాతం రిజర్వేషన్ కోసం నినదించిన బీసీలు
- బంద్ విజయవంతం
- పార్టీలకతీతంగా నిరసనలు, ఆందోళనలు



నకిరేకల్ : బైక్ ర్యాలీలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ టౌన్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. మా వాటా మాకు కావాలంటూ బీసీలు నినదించారు. బంద్‌లో బీసీ, ప్రజా, కుల సంఘాలతో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. అత్యవసర సేవలు మినహా అన్నింటినీ బంద్ చేయించారు. విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలను మూసివేయించారు. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా బైఠాయించారు. నల్లగొండపట్టణంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నాలుగు గంటలకే బీసీ సంఘాలతో పాటు ఆయా పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు బస్ డిపోకు చేరుకొని బస్సులను బయటకు తీయకుండా అడ్డుకున్నారు. దీపావళి పండుగ కావడంతో ప్రజలు ఊర్లకు వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. సాయంత్రం తరువాత కొన్ని ప్రాంతాలకు బస్సులను నడిపించడంతో ప్రజలు కొంత ఊరట చెందారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను కూడా మూసివేశారు. బీసీ ఉద్యోగులంతా విధులను బహిష్కరించి బంద్‌లో పాల్గొన్నారు. పట్టణంలో ఆయా పార్టీలు, సంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయా పార్టీలు, సంఘాల నాయకులు ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, గుమ్ముల మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, ఆనంద్‌రెడ్డి, చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ, చెరుకు సుధాకర్, తండు సైదులుగౌడ్, నేలపట్ల సత్యనారాయణ, వాసుదేవుల వెంకటనర్సయ్య, కంది సూర్యనారాయణ, చొల్లేటి ప్రభాకర్, కాసోజు విశ్వనాథం, కట్టెకోల దీపేందర్, అల్లి సుభాష్, జనార్దన్‌గౌడ్, కాశయ్యగౌడ్, శంకర్ ముదిరాజ్, కొండూరు సత్యనారాయణ, బొనగిరి దేవేందర్, యుగంధర్‌రెడ్డి, గణేష్, మిర్యాల యాదగిరి, గండిచెర్వు వెంకన్న, లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, తుమ్మల వీరారెడ్డి, పన్నాల గోపాల్‌రెడ్డి, పందుల సైదులు, పిల్లి రామరాజు, వైద్యుల సత్యనారాయణ, బకరం శ్రీనివాస్, రాపోలు పరమేష్, గోలి మధుసూదన్‌రెడ్డి, పల్లెబోయిన శ్యాంసుందర్, వీరెల్లి చంద్రశేఖర్, మిర్యాల వెంకటేశం, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పాలడుగు నాగార్జున, ప్రభావతి, దండెంపల్లి సత్తయ్య, ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి కాంగ్రెస్

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మెయిన్ సెంటర్‌లో నిర్వహించిన నిరసనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మార్కెట్, మున్సిపల్ చైర్‌పర్సన్లు గుత్తా మంజుల, చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, బీసీ సంఘం రాష్ట్ర నేతలు సకినాల రవి, అరురి వెంకటేశ్వర్లు, బీసీపీ జిల్లా కార్యదర్శి గాజుల శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, బ్రహ్మదేవర రమేష్, గాదగోని కొండయ్య, నకిరేకంటి నరేందర్, యాసా కరుణాకర్‌రెడ్డి, యాసారపు వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

42 శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నాం

నల్లగొండ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బంద్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డితో కలిసి నల్లగొండలో ఆయన బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న కైలాస్ నేత, శ్రీనివాస్, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్‌సుందర్, కత్తుల కోటి, అల్లి సుభాష్‌యాదవ్, గురిజ వెంకన్నగౌడ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, జహంగీర్ బాబా, మహమ్మద్, కంచర్ల ఆనంద్‌రెడ్డి, అనిల్, పోలే జయకుమార్, పరశురాం, సతీష్, దాసరి విజయ్, గోపాల్, వంశీ, రాజు, బిలాల్, జాని పాల్గొన్నారు.

మునుగోడు : మునుగోడులో బీసీ సంఘాల నాయకులతో పాటు ఎస్సీ, ఎస్టీ, అఖిలపక్ష పార్టీల నాయకులు దుకాణాలను మూసివేయించారు. అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ, మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటచారి, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మందుల సత్యం, పెంబళ్ల జానయ్య, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఈదులకంటి కైలాస్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, మారగోని అంజయ్యగౌడ్, మాదగోని రాజేశ్ గౌడ్, పాలకూరి నర్సింహగౌడ్, తిరిపారి వెంకటేశ్వర్లు, జిట్టగోని యాదయ్య, జక్కలి శ్రీను, నరేందర్‌గౌడ్, కరుణాకర్, శంకర్ పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలో వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. భీమారం జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి, ఆయా పార్టీల నాయకులు కె.శ్రీనివాస్‌యాదవ్, మారం వెంకట్‌రెడ్డి, బొజ్జ చినవెంకులు, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, కోటపుల్లయ్య, బడుగుల శ్రీనివాస్, కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బొజ్జ సుందర్, టి.నర్సింహాచారి, ఎస్.మంగమ్మ, బీరం జాన్‌రెడ్డి, లూర్దుమారయ్య, బయ్య ముత్తయ్య, ఎడ్ల ప్రవీణ్, జగన్నాథం, డి.నాగేశ్వరరావు, కత్తుల వీరు, ఎం.పరుషయ్య, ఎ.వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలో బంద్ విజయవంతమైంది. బీసీ సంఘాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల నాయకులు వేర్వేరుగా కట్టంగూర్‌లో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలను మూసివేయించారు. మాజీ జెడ్పీటీసీలు సంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, పెద్ది యాదగిరి, గద్దపాటి దానయ్య, బూరుగు శ్రీను, మిట్టపల్లి శివ, ధార భిక్షం, వెంకన్న, కత్తుల కాన్షీరాం పాల్గొన్నారు.

అఖిలపక్షం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో..

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లిలో బీసీ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ అందోజు మహేందర్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించి బస్టాండ్ ఎదురుగా సామూహిక భోజనాలు చేసి నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, వామపక్ష నాయకుడు చింతపల్లి బయన్న, మాజీ ఎంపీటీసీ దుబ్బాక శ్రీధర్, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ముద్దం నరసింహ గౌడ్, రాదారపు భిక్షపతి, ఐతరాజు యాదయ్య, మిరియాల రాములు, కొప్పు శ్రవణ్, సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, చెన్నారపు సత్తయ్య, ప్రజ్ఞాపురం శ్రీనివాస్, వేముల నరసింహ గౌడ్, బోల్లేటి శ్రీనివాసాచారి, గడగోజు సత్యనారాయణ చారి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

తిప్పర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను బీఆర్ఎస్ నాయకులు బంద్ చేయించారు. అనంతరం నార్కట్‌పల్లి–అద్దంకి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల బంద్

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను బీసీ సంఘాల నాయకులు బంద్ చేయించారు. అధికారులను బయటకు పంపించి బంద్‌కు సహకరించాలని కోరారు.

గట్టుప్పల్ : మండలంలో కాంగ్రెస్, సీపీఎం, బీఆర్ఎస్, టీడీపీ పార్టీల ఆధ్వర్యంలో విద్యా, వ్యాపార సంస్థలను బంద్ చేయించారు. అనంతరం తహసీల్దార్ రాములుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు నామని జగన్నాథం, తోటకూర శంకర్, కర్నాటి సుధాకర్, గడ్డం కృష్ణయ్య, పున్న కిశోర్, సామల యాదయ్య, బీమగాని మల్లేశం, చిలుకూరి అంజయ్య, కర్నాటి అబ్బయ్య, పెద్దగాని నరేందర్, సందీప్ పాల్గొన్నారు.

అధ్యాపకులు, న్యాయవాదుల మద్దతు

రామగిరి (నల్లగొండ): బంద్‌కు ఎన్జీ కళాశాల అధ్యాపక బృందం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కళాశాల ఎదుట అధ్యాపకులంతా నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా కోర్టు న్యాయవాదులు కోర్టు నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నేతి రఘుపతి, జి.జవహర్‌లాల్, అనంతుల శంకరయ్య, పందుల సైదులు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు ఉమ్మడిగా, కాంగ్రెస్, బీజేపీ, బీసీ సంఘాల నాయకులు ర్యాలీలు నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ నాయకులు అన్నెబోయిన సుధాకర్, కందాల సమరంరెడ్డి, బండపెల్లి కొమరయ్య, నోముల జనార్దన్, చింత ధనుంజయ్య, అయితగోని వెంకన్న, జమ్ము రమేష్, చలకాని మల్లయ్య, తోట వినోద్ పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు : స్థానిక బీసీ సంఘాలు, అఖిలపక్ష నాయకులు చండూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు కురుపాటి సుదర్శన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ బిల్లుకు చట్టం చేసేలా చూడాలని పలువురికి గులాబీ పూలు ఇచ్చి నిరసన తెలిపారు. బీజేపీ నాయకులు ఆర్డీఓ శ్రీదేవికి వినతిపత్రం అందించారు.

జాతీయ రహదారిపై ఆందోళన

చిట్యాల : పట్టణంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలు చేపట్టారు. సీపీఎం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకుల దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. వెలిమినేడు గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం, వివిధ పార్టీల నాయకులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని అడ్డుకున్నారు.

నకిరేకల్ : బీసీ సంఘాలు, వివిధ పార్టీలు, సంఘాల నేతలు స్థానిక పద్మానగర్ జంక్షన్ వద్ద జాతీయ రహదారిని అరగంట పాటు దిగ్బంధం చేశారు. రహదారిపై టైర్లకు మంటలు పెట్టి నిరసన తెలిపారు. అనంతరం మెయిన్ సెంటర్‌లో బైఠాయించి నిరసన తెలిపారు. బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్రురి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, నలగాటి ప్రసన్న రాజ్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, సీపీఎం జిల్లా నేతలు కందాల ప్రమీల, రాచకొండ వెంకట్‌గౌడ్, న్యూడెమోక్రసీ, బహుజన మహాసభ జిల్లా నేతలు గజ్జి రవి, అంబటి చిరంజీవి, చెడిపల్లి కాశీరాం, బొల్లికొండ లింగయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మాచర్ల సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, బీసీ సంఘ నేతలు నూనె కోటి, తిరుగుడు రవి, సాదుల నర్సయ్య, మేడిపల్లి సైదులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు బొల్లికొండ లింగయ్య, వంటెపాక వెంకటేశ్వర్లు, తాజేశ్వర్, సీహెచ్.వెంకటాద్రి, వై.సోమయ్య, జి.బుచ్చిరాములు, జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల మద్దతు

నకిరేకల్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్‌కు స్థానిక ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మద్దతు ప్రకటించింది. ఆ సంఘం అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ప్రతినిధులు వీరమల్ల రవీందర్, బాణాల రాంరెడ్డి, సోమయ్య, భిక్షంరెడ్డి తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

భక్తుల సందడి లేని చెర్వుగట్టు ఆలయం

నార్కట్‌పల్లి : బంద్ నేపథ్యంలో చెర్వుగట్టు ఆలయానికి భక్తులు రాకపోవడంతో ఆలయ పరిసరాలు బోసిపోయాయి.

కనగల్‌లో..

కనగల్ : కనగల్‌లో బంద్ విజయవంతమైంది. వ్యాపార సముదాయాలను, బ్యాంకులను, విద్యాసంస్థలను, పెట్రోల్ బంక్‌లను మూసివేయించారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : మండలంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్‌లో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ నాయకుడు సల్వోజు రామలింగాచారి, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీష్, మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్, నల్ల యాదయ్యగౌడ్, చెరుకు లింగంగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, వెంకటంపేట బాలయ్య, నక్క శ్రీనివాస్‌యాదవ్, బీసీ సంఘం నాయకులు కుక్కడం ముత్యాలుగౌడ్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, పందుల రాములుగౌడ్, సీపీఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, సీపీఎం నాయకులు దామెర లక్ష్మి, రాములు, రాఘవేంద్ర, కృష్ణయ్య పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలో నాయకులు ర్యాలీ నిర్వహించారు. నాయకులు పూల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, నాంపల్లి చంద్రమౌళి, ఆర్.అంజాచారి, సుధనబోయిన రమేష్, పెద్దిరెడ్డి రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి నరసింహ, పానుగంటి వెంకటయ్య, చిలుకూరు భిక్షం, గఫార్, బెల్లి సత్తయ్య, ఈద శేఖర్, సీపీఐ నాయకులు గిరి స్వామి, జగన్, పార్వతమ్మ, బిరుదు ఉష, అరుణ, బీసీ సంఘం నాయకులు పగిలి సతీష్, నాంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ : బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



కట్టంగూర్ : ర్యాలీలో పాల్గొన్న బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



కనగల్ : బంద్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



నకిరేకల్ : మెయిన్ సెంటర్‌లో బైఠాయించి నిరసన తెలుపుతున్న నాయకులు



తిప్పర్తి : నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గట్టుప్పల్‌లో రాస్తారోకో చేస్తున్న వివిధ పార్టీల నాయకులు



రామగిరి (నల్లగొండ) : ఎన్జీ కాలేజీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు



చండూరు : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బంద్ చేయిస్తున్న నాయకులు



శాలిగౌరారంలో బంద్ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నార్కట్‌పల్లి : రోడ్డుపై బైఠాయించిన అఖిలపక్ష, బీసీ సంఘాల నాయకులు



మర్రిగూడ : బంద్‌లో పాల్గొన్న నాయకులు



నాంపల్లి : బంద్‌లో పాల్గొన్న వివిధ పార్టీలు, సంఘాల నాయకులు



చిట్యాల : వెలిమినేడులో జాతీయ రహదారిపై ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు



మునుగోడు : రాస్తారోకో చేస్తున్న బీసీ సంఘం, వివిధ పార్టీల నాయకులు



కేతేపల్లి : భీమారం జెడ్పీహెచ్ఎస్‌లో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఆలయంలో చోరీ

చిట్యాల : మండల పరిధి వెలిమినేడు గ్రామ శివారులో ఉన్న కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం ఉదయం ఆలయానికి వెళ్లిన భక్తులు ఆలయంలోని హుండీ పగులగొట్టి ఉండటం గమనించారు. హుండీలో ఉన్న కొద్దిపాటి నగదును బైక్‌పై వచ్చిన ముగ్గురు యువకులు తీసుకెళ్లినట్లుగా ఆలయ సమీపంలో ఉన్న సీసీ కెమెరాలో రికార్డు కావడం గుర్తించారు.

గుంతలు పడి బురదమయంగా మారి..

శాలిగౌరారం: శాలిగౌరం మండల కేంద్రంలోని రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయి. మండలకేంద్రం నుంచి భైరవునిబండ వయా మోత్కూరు, భువనగిరి మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే బీటీ రోడ్డు ధ్వంసం కావడంతో గతేడాది రూ.12 లక్షల నిధులు ఖర్చుచేసి మట్టితో గుంతలు పూడ్చారు. దీంతో బీటీ రోడ్డు కాస్త మట్టి రోడ్డుగా దర్శనమిస్తోంది. అదేవిధంగా మండల కేంద్రం నుంచి వయా అడ్డగూడూరు, తిరుమలగిరి మీదుగా వరంగల్‌కు వెళ్లే గురుజాల ఆర్అండ్‌బీ రోడ్డు గుంతలమయమైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ రోడ్లు మొత్తం బురదమయంగా మారాయి. ఈ రోడ్లపై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆయా రోడ్లకు మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



భైరవునిబండ రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన వర్షపునీరు



రామగిరి వద్ద శాలిగౌరారం - గురుజాల ఆర్అండ్‌బీ రోడ్డు దుస్థితి

సామాజిక అంశాలపై అవగాహన అవసరం

నకిరేకల్ : విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ సీఐ వెంకటేష్ అన్నారు. ఉమ్మడి జిల్లాలోని నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్‌లోని సాయి కల్యాణ మండపంలో విద్యార్థులకు మాస్టర్ ఓరేటర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో వాక్చాతుర్యం పెరగడంతో పాటు అనేక అంశాలపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డీజీఎం రమణారెడ్డి, నల్గొండ, సూర్యాపేట జోన్ ఏజీఎంలు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, చాంప్స్ ఆర్ఎన్‌డీ స్వాతి, ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్ల షోరూమ్‌పై ఆందోళనకారుల దాడి

రామగిరి (నల్లగొండ) : చర్లపల్లిలోని ఓ కార్ల షోరూమ్‌పై శనివారం దాడి జరిగింది. బీసీ బంద్ నేపథ్యంలో ఆందోళనకారులు ర్యాలీగా వచ్చి షోరూమ్‌పై దాడి చేశారని సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ దాడిలో షోరూమ్ అద్దాలు ధ్వంసమైనట్లు సిబ్బంది పేర్కొన్నారు. షోరూమ్ మేనేజర్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సైదాబాబు తెలిపారు.

స్కూల్ బస్సు డ్రైవర్లకు అప్రమత్తత అవసరం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ : స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని, అలాంటివి జరుగకుండా ఉండాలంటే డ్రైవర్లు ఎంతో జాగ్రత్తతో బస్సులను నడపాలని అన్నారు. విద్యార్థుల భద్రతకు స్కూల్ యాజమాన్యాలు చర్యలు చేపట్టాలని, సీనియారిటీ ఉన్న డ్రైవర్లను తీసుకోవాలని సూచించారు. డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, డ్రైవర్‌తో పాటు బస్సులో ఒకరు కేర్ టేకర్ ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే జైలుకు పంపిస్తామని, వాహనం సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, టూటూన్ ఎస్సై సైదులు, జయకర్, రూరల్ ఎస్సై సైదాబాబు పాల్గొన్నారు.

హజ్ యాత్ర విజయవంతం కావాలి

మిర్యాలగూడ : పవిత్ర హజ్ యాత్ర విజయవంతం కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలోని మదర్సాలో ఉమ్రా యాత్రకు వెళ్లే ముఫ్తీ ఇమ్రాన్, మౌజాం ఇషాక్, హఫీజ్ షాకీర్, అశ్వక్, ఇస్మాయిల్‌లను ఆయన శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.